RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 105 | గురువారం 20 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




కోల్‌కతా హోటల్‌లో అగ్ని ప్రమాదం..

## 9 మంది బంగ్లా దేశీయుల దుర్మరణం

కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటన లో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు.

వివరాలు 2లో..



ఎన్‌టీఏ సంస్కరణలపై అఫిడవిట్ దాఖలు

## చేయాలని ఆదేశం..

నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థ (చీూా)లో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది



డీఎంకే నేతల అవినీతి వివరాలు నా

## దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు.

వార్త 2లో

‘పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి

# ముఖ్యమంత్రా?



2 లో..

‘టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా’..

రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు

కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారు

‘హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?’

పరకాల టికెట్‌పై సవాల్

సుష్మితా పటేల్ సంచలన ప్రకటన


కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని అన్నారు. ‘పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు’ అని సుష్మితా వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

ప్రజలతో మమేకమై, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గౌరవ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అక్కగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

మీ సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నా ఆత్మీయ మురళన్న మీరు మీ కుటుంబం .నిండునూరేళ్ళ అ యేసుక్రీస్తు ప్రభువు ఆశీర్వాదం ఇవ్వవాలని ప్రాద్ధిస్తున్నాను ఆమెన్




మీ
ఆత్మీయ తమ్ముడు
గోళ్ళ రమేష్ అన్వేషనేత్రం ఎడిటర్ సీనియర్ జరలిస్ట్
స్మాల్ మీడియమ్ న్యూస్ పేపర్స్
మ్యాగీజీన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



2

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు.. ఈడీ విచారణకు నిధి అగర్వాల్

మాజీమంత్రులు

2

## హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్


మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.



తెలంగాణలో బిజెపిని

## అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు?: చామల

2





2

పల్లె పల్లెకు

## ప్రజాపాలన - - పల్లె పల్లెకు పొన్నం

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన అంటే కార్యాలయాల్లో కూర్చొని పాలన చేయడం కాదు అని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన అని తెలియజేశారు.

# ‘పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా?

## ‘టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా’..

### రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు

### కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారు

### ‘హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?’

### పరకాల టికెట్‌పై సవాల్

### సుష్మితా పటేల్ సంచలన ప్రకటన

వరంగల్ : అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని అన్నారు. ‘పొంగులేటి



ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు’ అని సుష్మితా వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

**‘హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?’**

కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా? అని సుష్మితా పటేల్ సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు.

**పరకాల టికెట్‌పై సవాల్**

రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మితా పటేల్ ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

**రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు: సుష్మితా**

రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మితా పటేల్ ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మితా పటేల్ వ్యాఖ్యానించారు.

# డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్



చెన్నై, అన్వేషనేత్రం ప్రతినిధి

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. ఆ ఫైల్స్ ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు.డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ‘ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి’ అని అన్నారు.

# కోల్‌కతా హోటల్‌లో అగ్ని ప్రమాదం.. 9 మంది బంగ్లాదేశీయుల దుర్మరణం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు.ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

# నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టులో విచారణ..

## ఎన్‌టీఏ సంస్కరణలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థ (చీూా)లో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడిందిఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది (చీూా =వటశీటీఎం). విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్–2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు.. ఈడీ విచారణకు నిధి అగర్వాల్

హైదరాబాద్,

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు సంబంధించిన కేసులో సినీ నటి నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన విచారణలో ఆమె ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించి కుదుర్చుకున్న కాంట్రాక్టులు, వాటి కాలపరిమితి, ప్రచారం కోసం అందించిన కంటెంట్, సోషల్ మీడియా లేదా ఇతర వేదికల ద్వారా నిర్వహించిన ప్రమోషన్స్‌పై కూడా ఈడీ అధికారులు వివరాలు సేకరించినట్లు సమాచారం.ఇక బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు నిధి అగర్వాల్‌కు అందిన రెమ్యునరేషన్‌పై కూడా ఈడీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఒక్కో ప్రమోషన్‌కు ఎంత మొత్తంలో పారితోషికం తీసుకున్నారు, ఆ మొత్తాలు ఏ విధంగా చెల్లించబడ్డాయి, ఎవరి నుంచి చెల్లింపులు వచ్చాయి వంటి అంశాలపై అధికారులు వివరాలు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

# నేను అద్దె కట్టుకోవాలి.. బీజేపీకి రాజీనామాపై షెహజాద్ పూనావాలా..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

బీజేపీకి రాజీనామా చేసిన ఆ పార్టీ మాజీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన నిర్ణయానికి గల కారణాలను వెల్లడించారు. బీజేపీని వీడటం వెనుక రాజకీయ విభేదాలు లేవని, ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితుల కారణంగానే పార్టీ నుంచి తప్పుకున్నానని ఆయన స్పష్టం చేశారు. రాజీనామా అనంతరం తొలిసారి ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పరిస్థితులను వివరించారు. పూర్తికాలం రాజకీయాల్లో కొనసాగడం వల్ల తన వ్యక్తిగత ఖర్చులను నిర్వహించడం కష్టంగా మారిందని పూనావాలా తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అధికార ప్రతినిధులకు లేదా కార్యకర్తలకు జీతాలు చెల్లించవని చెప్పారు. దీంతో ఇంటి అద్దె వంటి సాధారణ ఖర్చులను కూడా భరించడం కష్టంగా మారిందని వివరించారు. ‘నేను నా ఇంటి అద్దె చెల్లించాలి. రోజువారీ ఖర్చులు చూసుకోవాలి’ అని ఆయన తన పరిస్థితిని వివరించారు. పార్టీపై అసంతృప్తితో తాను ఈ నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీని వీడాలనే ఆలోచన తనకు అకస్మాత్తుగా రాలేదని పూనావాలా తెలిపారు. పార్టీకి రాజీనామా చేసి ప్రైవేటు రంగంలోకి తిరిగి వెళ్లడం గురించి 2024 నుంచి ఆలోచిస్తున్నానని చెప్పారు . కొన్ని వారాల క్రితం తాను మొదటిసారి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు పార్టీ నాయకత్వానికి తెలియజేశానని, ఆ సమయంలో పార్టీ పెద్దలు తనతో మాట్లాడారని వెల్లడించారు. అయితే ఈసారి మాత్రం తన నిర్ణయం తుది నిర్ణయమని స్పష్టం చేస్తూ బీజేపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులన్నింటికీ రాజీనామా చేసినట్టు తెలిపారు.

# తెలంగాణలో బిజెపిని అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు?: చామల

భువనగిరి:

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని విమర్శించే స్థాయి కేంద్రమంత్రి బండి సంజయ్‌కు లేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ మండిపడ్డారు. బండి సంజయ్ కు చామల రీకౌంటర్ ఇచ్చారు. బిజెపిపై తెలంగాణ ప్రజలకు నమ్మకం లేకపోవడంతో ఆ పార్టీకి అధికారంలోకి రావడంలేదన్నారు. గత పదేళ్లలో మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేశారని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబుకు ఓట్లు వేస్తే ఎంపిలను బీజేపీకి తాకట్టు పెట్టారని చురకలంటించారు. 18వ లోక్‌సభ చంద్రబాబుపై ఆధారపడి నడుస్తోందని చురకలంటించారు. 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఎవరున్నారని, కెసిఆర్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి మోదీ కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్నారని, అలాగే మీ మిత్రుడు కిషన్ రెడ్డి కూడా అధికారంలోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారని, ఆయన తర్వాత బండి ఆ బాధ్యతలు చేపట్టారని, 2023లో బిజెపిని అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు అని, 2018లో మిమ్మల్ని అధికారంలోకి రాకుండా అడ్డుకున్నది ఎవరు? అని ప్రశ్నించారు. మీపై, మీ పార్టీపై నమ్మకం లేదు కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. కెసిఆర్ పై తెలంగాణ ప్రజలు నమ్మకం కోల్పోయారని, అయితే, పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతుంటే బిజెపి ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ప్రశ్నించారు. మొన్న ఎన్నికల్లో అవయవదానంతో బిజెపికి ఎనిమిది ఎంపి స్థానాలు కట్టబెట్టింది బిఆర్ఎస్ కాదా? అని చామల నిలదీశారు. బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకోవడంతో పదేళ్లపాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు దోపిడీ చేస్తుంటే బండి సంజయ్ మౌనంగా చూస్తూ ఊరుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీమంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

హైదరాబాద్,

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు సంబంధించి హరీశ్‌రావు పిలుపునివ్వడంతో పరిస్థితిని పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ వార్తతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హౌస్ అరెస్ట్..

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సనత్ నగర్, అమీర్‌పేట డివిజన్‌లకు చెందిన ముఖ్య నాయకులను పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.




# పల్లె పల్లెకు ప్రజాపాలన -- పల్లె పల్లెకు పొన్నం

హైదరాబాద్:

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన అంటే కార్యాలయాల్లో కూర్చొని పాలన చేయడం కాదు అని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన అని తెలియజేశారు. తన నియోజకవర్గంలో ‘పల్లె పల్లెకు ప్రజాపాలన -- పల్లె పల్లెకు పొన్నం’ అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రతి మండలంలో వరుసగా గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా అందజేయాలని, ప్రతి సమస్యను రికార్డు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, సంక్షేమం తదితర అంశాలపై గ్రామాల వారీగా సమీక్ష చేస్తామని, కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం, మరికొన్ని దీర్ఘకాలిక పరిష్కారం అవసరం ఉంటుందని, సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ప్రోత్సహిస్తామని, సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేయడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. సబ్సిడీ, రుణ సదుపాయాలను ప్రజలకు వివరించి, అర్హులైన వారికి ప్రయోజనం అందేలా చూస్తామని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పొన్నం సూచించారు. ఓటర్లకు సంబంధించి వచ్చిన నోటీసులను పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అభ్యంతరాలను ప్రజాస్వామ్య పద్ధతిలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా, గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయంతో ముందుకు వెళ్తామని పొన్నం తెలియజేశారు.




తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రివర్యులు
శ్రీమతి కొండా సురేఖ గారికి జన్మదిన శుభాకాంక్షలు
కొండా సురేఖ
జయవీర్ కుందూరు
ఎమ్మెల్యే




ఒకవైపు ఆధ్యాత్మిక పరిమళాలు. మరోవైపు ప్రకృతి కాంతులు.. దేవాదాయ, అటవీ శాఖల మంత్రిగా ప్రజాసేవలో ఉన్న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి. కొండా సురేఖ గారికి జన్మదిన శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా
సనత్ నగర్ టిమ్స్ ప్రారంభం.
16 అల్ట్రా మోడ్రన్ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు
30 పడకల డయాలసిస్ యూనిట్ 4 షిఫ్టుల్లో 24 గంటల సేవలు
ఉద్యోగుల ఆరోగ్య పథకం కోసం ప్రత్యేకంగా 100 పడకలు.
విదేశీ రోగుల మెడికల్ టూరిజం కోసం 100 ప్రత్యేక పడకలు.
2 అధునాతన క్యాథ్ ల్యాబ్ లు.
300 ఐసీయూ పడకలు.
128–చాశ్రీఱఎవ జు స్కాన్ ‌�డ 3–ువంశ్రీఖ వీ=× సదుపాయాలు..
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్







నేడు నా జన్మదినం సందర్భంగా సోషల్ మీడియా ద్వారా, ప్రత్యక్షంగా, పరోక్షంగా మరియు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. నాకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు...
థాంక్ యు ఏవిరి వన్ ఫర్ ది బర్త్డే విషెస్
బిమంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు







రాణి రుద్రమదేవి –కొండా సురేఖమ్మ..
తెలంగాణ వీరవనితల..
రాణి రుద్రమదేవిలా..
ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ,
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా
కొండా నిరుపేదల కు అండ నిచ్చి ముందుకు సాగుతున్న మన ప్రియతమ నాయకులు
కొండా సురేఖమ్మ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మీ ధైర్యం ప్రజలకు స్ఫూర్తి..

మీ పోరాటం తెలంగాణ గర్వకారణం..

మీ సేవలో మరెన్నో సంవత్సరాలు కొనసాగాలని కోరుకుంటూ..

జన్మదిన శుభాకాంక్షలు కొండా సురేఖమ్మ గారు
రాణి రుద్రమదేవి లాంటి ధీరవనితకు జేజేలు
జై కొండా మా అండ
కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి..



రేపు అనగా 20-08-2026 (గురువారం) నాడు భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఉదయం 09:30 గంటలకు నకిరేకల్ పట్టణంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొననున్నారు. కావున మండల ‌డ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.
ముఖ్య గమనిక:
నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలను నిర్వహించాలి. అనంతరం 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కు నమోదు ప్రక్రియను ప్రారంభించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలి.
ఇట్లు
ప్రభుత్వ విప్ కార్యాలయం
పన్నాలగూడెం, నకిరేకల్
మాదాసు నరసింహ వీరన్న యువసేన












RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# టివిలో యాడ్స్‌కి అదుపు లేదిక!



టివి కార్యక్రమాలు చూసేవాళ్లకు వాటిలో వచ్చే వాణిజ్య ప్రకటనల సందడి గురించి బాగా తెలుసు. సీరియళ్లు చూసేవారికైతే కథ నడిచేది తక్కువ, ప్రకటనల హోరు ఎక్కువ అనేది అనుభవమే. పుణె సందర్శనలో పార్లమెంట్ సభ్యురాలు సుప్రియా సూలేను ఓ పెద్దావిడ అడ్డగించి 'అర్ధ గంట సీరియల్లో ఇరవై నిముషాలు యాడ్స్ వస్తున్నాయి. వాటిని చూడడానికేనా మేము డబ్బు కట్టేది?' అని సీరియస్ గా అడుగుతూ నిలదీసింది. ఆమె కోపానికి అందరూ చాటుగా నవ్వుకోగా ఎంపి మాత్రం 'సరే చూస్తానమ్మా!' అని సమాధానపరచారు. పోయిన అక్టోబర్‌లో జరిగిన ఈ సంఘటన దృశ్యం వైరల్ అయింది. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం టివిల్లో యాడ్స్‌పై పరిమితిని ఎత్తివేసే నిర్ణయం ఇటీవల తీసుకుంది. గజెట్‌లో రాగానే అది అమలవుతుంది. ఇక టివి వాళ్లు తమ కార్యక్రమ ప్రసారాల్లో ఎంత సేపైనా వాణిజ్య ప్రకటనలను ఇవ్వవచ్చు పేపర్ ఇదే మే నెలలో టివి ఛానళ్లవారు ఢిల్లీ హైకోర్టులో యాడ్స్‌పై సమయ నిబంధనని ఎత్తివేయాలని పిటిషన్ వేశారు. వీక్షకుల పక్షాన నిలిచిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేదు. ఆ తర్వాత మూన్నెళ్లకే కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ అధికారికంగా ఆ హద్దును చెరిపేసింది. కోర్టు కుదరదన్న అభ్యర్థనను ప్రభుత్వం స్వయంగా చేసి పెట్టడం వింతైన విషయమే. వీక్షకులు ప్రకటనల జోరుకు తలలు పట్టుకుంటే సర్కారు నిర్ణయం ఇలా ఉంది. మన దేశంలో 1994 లో కేబుల్ టివి నెట్ వర్క్ చట్టం వచ్చింది. ఆ రోజుల్లో ఒక ఏరియాలోని ఇళ్లకు కేబుల్ ద్వారా టివి లకు కనెక్షన్లు ఇచ్చి ప్రసారాల్ని అందజేయడం కొందరికి జీవనోపాధిగా ఉండేది. పదేళ్ల కాలంలో ప్రైవేటు ఛానళ్ల సంఖ్య పెరిగిపోయింది. దాంతో ప్రభుత్వం కేబుల్ టివి నెట్ వర్క్ రూల్స్‌ను సవరిస్తూ సిటిఎండబ్ల్యు రెగ్యులేషన్ యాక్ట్ 2005ను తెచ్చింది. టివి ఛానళ్లలో ఒక గంటకు 12 నిమిషాల వాణిజ్య ప్రకటనలు ఉండాలనే నిబంధన దానిలో ఉంది. 10 నిమిషాలు వాణిజ్య ప్రకటనలు, మిగితా 2 నిమిషాలు సొంత ప్రకటనలు ఇచ్చుకోవాలి. డైరెక్ట్ టు హోమ్ (డిటి హెచ్) రావడంతో అంతా మారిపోయింది. టివి ప్రసారాలు దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్లిపోయాయి. తమ ప్రసారాలు మొదలై ఇరవై ఏళ్లయిన సందర్భంగా టాటా ప్లే సంస్థ ప్రముఖ జానపద కళాకారులతో ఓ చక్కని గీతాన్ని విడుదల చేసింది. ప్రస్తుతం ఛానళ్ల సంఖ్య 900కు పైగా పెరిగిపోవడం, మరోవైపు ఓవర్ ద టాప్ (ఒటిటి) ప్లాట్ ఫామ్స్ రావడం వల్ల ఛానళ్ల ఆదాయం తగ్గిపోయి, వాటి ఉనికికే ప్రమాదం ఉన్నందువల్ల ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. ఒటిటి ప్రసారాల్లో వచ్చే ప్రకటనలపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను విధించే అవకాశం లేదు. అలాంటప్పుడు టివి ఛానళ్లపై ఈ వివక్ష ఎందుకు అన్నట్లుగా ప్రభుత్వ ఆలోచన ఉంది. ఇదిలా ఉంటే అసలు ఇన్నాళ్లు ఏ ఛానల్ అయినా ప్రభుత్వం విధించిన గంటకు 12 నిమిషాల ప్రకటనల నిబంధనను పాటించాయా అని చూస్తే దేని దారి దానిదే అనిపిస్తుంది. వీక్షకులు ఎక్కువగా ఉన్న ఛానళ్లు అడ్డు అదుపు లేకుండా కార్యక్రమాలను ప్రకటనలతో నింపేస్తుంటే ఆదరణ లేని ఛానళ్లు ప్రకటనలు లేక బోసిపోతున్నాయి.ప్రముఖ ఛానళ్ల ఆదాయం పెరగగా సాధారణ ఛానళ్ల బతుకు గండమైపోయింది. నిజానికి గత నిబంధనని ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తే ప్రముఖ ఛానళ్లు వదిలేసుకున్న ప్రకటనలవల్ల చిన్న ఛానళ్ల ఆదాయం పెరిగేది. సాకారమైతేనే ప్రగతి ప్రముఖ ఛానళ్లలో వార్తలు సకాలంలో వివరంగా వస్తాయని ఆశిస్తే గంటలో 40 నిముషాలు ప్రకటనలతో గడుస్తోంది. ప్రకటనలు కొనసాగుతుండగా స్క్రోలింగ్‌లో వచ్చే వాక్యాలే వార్తలు అవుతున్నాయి. వార్తలు సాగుతుండగా ప్రసారాల స్క్రీన్ సైజు తగ్గిపోయి ఎల్ ఆకారంలో ప్రకటనలు వస్తుంటాయి. చిన్న టివిల్లో అసలు ప్రసారం సరిగ్గా కనబడదు. స్క్రోలింగ్ లో కూడా వార్తల, ప్రకటనల వాక్యాలు కలిసిపోతుంటాయి. ఇలా ఏదో రూపం లో టివి నడిచినంతసేపు ప్రకటనలు తోడు పడుచులా వస్తూనే ఉంటాయి. చీవషం టివి ప్రసారాల్లో న్యూస్ ఛానళ్లు తప్ప ఏవీ ఉచితంగా లభించడం లేదు. అవసరమైన ఛానళ్ల ధర ప్రకారం వినియోగదారులు డబ్బులు చెల్లిస్తున్నారు. వాణిజ్య ప్రకటనలపై పూర్తి స్వేచ్ఛ మాత్రం ఛానల్ కే ఉంటోంది. టెలికాం సేవల పర్యవేక్షణకై 1997 లో ఏర్పడిన టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కి డిటిహెచ్ సర్వీసుల నియంత్రణ బాధ్యత కూడా అప్పగించబడింది. ఈ ప్రసారాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయమని టివి స్క్రీన్‌పై అప్పుడప్పుడు స్క్రోలింగ్ వస్తుంటుంది. టివిల్లో హద్దు మీరిన వ్యాపార ప్రకటనలతో విసిగిపోతున్నామని వరసగా ట్రాయ్ కు ఫిర్యాదులు అందుతున్నాయి. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. చీవషం టివి ప్రసారాలంటే వాణిజ్య ప్రకటనలే అనే కాలం ఇప్పటికే వచ్చేసింది. ఏదో కొద్ది సమాచారం కోసం వీక్షకులు యాడ్స్ చూస్తూ కూచునేలా ఛానళ్లు తయారు చేశాయి. అన్ని ప్రకటనల్లో అందరికి పనికొచ్చేవి ఒకటి రెండు తప్ప ఉండవు. ఒకే ప్రకటనను గంటలో పదిసార్లు చూయించి విసుకు, చిరాకు తెప్పిస్తున్నారు. ఆదాయమే లక్ష్యంగా పని చేస్తున్న ఛానళ్లు మున్ముందు యాడ్స్ ఫ్రీ ప్రసారాలు మొదలు పెట్టి చార్జీలు పెంచవచ్చు. ఇప్పటికే ఒటిటిలు ఆ బాట పట్టాయి. వాణిజ్య ప్రకటనలను వద్దనుకునేవారు సుమారు 50% ఎక్కువ చెల్లించమని అవి కొత్త స్కీమ్ తెచ్చాయి. హద్దు లేని ప్రకటనల విధానం టివి ప్రసారాల్లో కొత్త మార్పులు తేవచ్చు.


# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

న్యూఢిల్లీ :

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

## తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

న్యూఢిల్లీ :

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, అటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

న్యూఢిల్లీ :

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిఒ) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



# దేశీ శిక్షణ పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత

## ఘనంగా187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :19 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా డాగురె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ జండా ఆవిష్కరణ చేసి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫోటోఫోటో ఓ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు గడిచిపోయిన కాలాన్ని జీవితంలోని అమూల్యమైన క్షణాలను ఎప్పటికీ సజీవంగా భద్రపరిచే శక్తి ఒక ఫోటో కే ఉంటుందని తెలిపారు. 1000 పదాలు చెప్పలేని భావాన్ని ఒకే ఒక్క చిత్రం చెబుతుంది ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు సంఘంలో సభ్యులుగా చేరి ఐక్యతతో హక్కులు సాధించుకునే విధంగా ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరూ ఫోటోగ్రఫీ రంగంలో అభివృద్ధి చెందాలని మారుతున్న టెక్నాలజీని బట్టి అప్డేట్ కావాలని సూచించారు. అనంతరం కాసరబాద్ రోడ్డులో గల బధిరుల స్కూల్లో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోసూర్యాపేట జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు గారు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుణగంటి సురేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కూకుట్ల శంకర్ కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్లి మరియు సీనియర్ ఫోటో(గ్రాఫర్స్ గుణగంటి సురేష్ . ఎండీ నజీర్ , ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్ ,మిక్సింగ్ పాష, ఓంకార్ రెడ్డి ,రాము, ఓరుగంటి శేఖర్, మధు మీడియా మధు, గంగరాజు, నాగార్జున శ్రీను,,శ్రీకాంత్, సైదులు, పుట్టల మధు, కొక్కుల సురేష్, బొమ్మల నాగరాజు, రవి, మనీ, ముజావుద్దీన్, నరేష్, శంకర్ రెడ్డి చరణ్ , నవీన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమై, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నగౌరవ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారికి

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ??
మీ సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని,
ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. ??
-- యశస్విని రెడ్డి
ఎమ్మెల్యే, పాలకుర్తి నియోజకవర్గం







### ఇన్‌పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

### ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి

### చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### పెండింగ్ దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 19 (అన్వేషనేత్రం) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి రైతు వేదికలో బుధవారం దేశీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ అంకిత్ డిప్లొమా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్‌పుట్ డీలర్లు రైతులకు వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించే పారా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా కీలకపాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను రైతులకు చేరవేస్తూ, వారి ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో పంటల మార్పిడి, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు . ఒకే రకమైన పంటలను వరుసగా సాగు చేయడం వల్ల భూసారంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, భూసార పరిరక్షణ, సేంద్రియ కర్బనాన్ని పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా తగిన సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సుమారు 37 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సుమారు 2,300 చెరువుల్లో 35 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నందున, మట్టి తేమ, భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి మండలంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్నందున వ్యవసాయ శాఖ, నీటిపారుదల, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు . రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలని తెలిపారు.

వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించే దిశగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇన్‌పుట్ డీలర్లు తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు.దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించినందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.






అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను జిల్లా కలెక్టర్ అంకిత్ తన చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా కింద కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.

భూ భారతి కింద కార్యాలయానికి వచ్చిన మొత్తం దరఖాస్తులు, స్వీకరించినవి, పరిశీలనలో ఉన్నవి, ధ్రువీకరించినవి, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను రికార్డుల ఆధారంగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా సాదా బైనామా కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్‌లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో ఉంది, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారు, ఇంకా ఏ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విచారణ, రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత నివేదికల ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటికే పరిష్కరించిన భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా దరఖాస్తులను నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి పరిష్కరించారా, సంబంధిత రికార్డులు, ఆధారాలను పరిశీలించారా, అవసరమైన నివేదికలు తీసుకున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, ఇతర సంబంధిత వివరాలను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలు లేదా సమాచారం లోపించిన సందర్భంలో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేసి, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి రోజువారీగా వచ్చే ప్రజల సంఖ్య, స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటి నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.

జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య, పరిష్కారానికి పడుతున్న సమయం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత కాలపరిమితిలో జారీ చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తుల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూములు, హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి దరఖాస్తులను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . ఏ దరఖాస్తును కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని, ప్రతి దరఖాస్తును దరఖాస్తుల వారీగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తహసీల్దార్, సిబ్బందికి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమానికి ఆహ్వానం

దివంగత మాజీ భారత ప్రధానమంత్రి భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా నార్కట్పల్లి పట్టణ స్థానిక బస్టాండ్ వద్ద ప్రత్యేక జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది
తేదీ 20/8/2026
సమయం
ఉదయం 9:00 గంటలకు
వేదిక: నార్కట్పల్లి బస్టాండ్ వద్ద
ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ జెడ్పిటిసిలు వివిధ హోదాలో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ రావలసిందిగా కోరుకుంటున్నాము
ఇట్లు
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
మీ
గాయం శ్యాంసుందర్ రెడ్డి



## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు నమస్కారం.??

18 ఏళ్ల వయసు నిండిన వ్యక్తులకు ఓటు హక్కు కల్పించిన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా, వారి స్ఫూర్తితో మన రాష్ట్రంలో జరుగుతున్న ా.×.=. ప్రక్రియలో కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 20వ తేదీన ఫారం-6 నింపే కార్యక్రమం చేపట్టాలని టీపీసీసీ నిర్ణయించడం జరిగింది.
అందువల్ల జిల్లా పరిధిలోని నియోజకవర్గం ఇంచార్జ్ లు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,జిల్లా చీూఖ×, ొజ నాయకులు, మండల/పట్టణ/డివిజన్ అధ్యక్షులతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మనవి.
ఇట్లు,
ఆత్రం సుగుణక్క
కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు.



# అధిక ధరలతో ప్రజలపై పెరుగుతున్న భారం

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి:

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :19 ( అన్వేషనేత్రం):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగానిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య కుటుంబాల జీవనం భారంగా మారిందన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు, వంట నూనె, పాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఒకవైపు ఆదాయాలు పెరగకపోగా మరోవైపు ధరలు పెరగడంతో కుటుంబ అవసరాలను తీర్చుకోవడం ప్రజలకు కష్టంగా మారిందన్నారు. ధరల పెరుగుదల ప్రభావంతో పేద కుటుంబాలు తమ పిల్లల విద్య, వైద్యం, పోషకాహారం వంటి అవసరాలపై కూడా ఖర్చులు తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూలీలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, చిరుద్యోగులు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని నిత్యావసరాలకే ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావంతో రవాణా ఖర్చులు పెరిగి, దాని భారం కూడా చివరకు సామాన్య వినియోగదారులపైనే పడుతోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపే విధానాలను విడనాడి ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను కాకుండా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి సమస్యలు, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి విస్తృత ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై






నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.

**నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలి**

హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల్లో లక్షలాది ఎకరాల వరి పంటను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల్లో సాగవుతున్న లక్షలాది ఎకరాల వరి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం వరి పంటకు కీలకమైన దశలో నీటి అవసరం తీవ్రంగా ఉంది. కాలువలకు సరిపడా నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు నీటి కొరతతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అవసరమైన నీటిని విడుదల చేయడంతో పాటు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు చేపట్టాలి. హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల్లోని లక్షలాది ఎకరాల వరి పంటను కాపాడేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే సాగునీటిని విడుదల చేసి పంటలను ఆదుకోవాలి. అఖిలభారత రైతు సంఘం 36వమహాసభలను జయప్రదం చేయాలి. నవంబర్ 15 నుండి18 వరకు పోరాటాల పురిటి గడ్డ నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల విజయవంతం కై పార్టీ ప్రజాసంఘాల సేణులు ఇంటింటికి వెళ్లి రైతు మహాసభల విజయవంతానికి నిధులు సమీకరించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి మహాసభల ప్రాధాన్యతను వివరించాలన్నారు. నవంబర్ 15న నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాది మంది రైతాంగాన్ని సమీకరించాలన్నారు. ఈ బహిరంగ సభకు ఇంటికొక మనిషి ఊరుకోక బండి తరలి రావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు రాపోలు సూర్యనారాయణ ఆవిష్కరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లిసైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి , జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండల, పట్టణ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మణుగూరులోఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**



మణుగూరు ఆగస్టు 19 (అన్వేషనేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం బుధవారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుట్ట మల్లారం వద్ద కోలాహల వాతావరణంలో ఫోటో గ్రాఫర్స్ కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రఫీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు వన్నశీ కృష్ణ మోహన్, పుసులూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ..2008 సంవత్సరంలో అసోసియేషన్ మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. నాటి నుండి అసోసియేషన్ సభ్యుల సహకారంతో మణుగూరు గుట్ట మల్లారం వద్ద మణుగూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం కోసం రూ,10 లక్షలతో సుమారు 6 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అధ్యక్ష,కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు,పురుషులకు వేర్వేరుగా క్రీడలను నిర్వహించారు. కార్యక్రమంలో మణుగూరులోని ఫోటో అండ్ వీడియో సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన పట్టభద్రులకు బిఈడి కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ గడువు పొడిగింపు ..ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం ఆగస్టు 19 (అన్వేషనేత్రం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,2026-28 విద్యా సంవత్సరమునకు గాను రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థుల సంక్షేమార్థం భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాలలో (28 వ బ్యాచ్) రెగ్యులర్ బి.ఎడ్ కోర్సులో ప్రవేశం నిమిత్తం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన పట్టభద్రుల నుండి నేరుగా దరఖాస్తులను ఈనెల 25వ తేదీ వరకు సమర్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తం 100 సీట్లు కలవని, కళాశాలలో ప్రవేశానికి అర్హతలు తెలంగాణకు చెందిన అభ్యర్థులు ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన పట్టభద్రులై ఉండవలెనని, డిగ్రీ పాసై కనీసం 40శాతం మార్కులు సాధించి




ఉండాలని, సంబంధిత డిగ్రీ పరీక్షలో సాధించిన మెరిట్ ని బట్టి ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారము మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికే సీట్లు రిజర్వు చేయబడ్డాయని, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 14. తేదీ 12-04-2021, నెంబర్ 53. తేదీ 19-05-2009, ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో ప్రవేశానికి ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని, ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయంలలోను మరియు గిరిజన బిఈడి కళాశాల భద్రాచలం నందు ప్రోస్పెక్టరేస్ మరియు దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో 2026 2028 విద్యా సంవత్సరం వరకు గాను (28వ బ్యాచ్) రెండు సంవత్సరముల రెగ్యులర్ బిఎడ్ కోర్సులో ప్రవేశానికి ఈనెల 25వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. మరిన్ని వివరాలకు.. 8247528404, 82477 98370, 99122 72959,9959575539 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# 4.5 లక్షల రూపాయల విలువైన గంజాయి పట్టివేత

**గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన ఒడిస్సా వాసి..**

**టేకులపల్లి, ఆగస్టు 19 (అన్వేషనేత్రం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు ఒక స్కూటీలో తరలిస్తున్న... రూ. 4.76 లక్షల విలువైన...9.5 కేజీల గంజాయినీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపిన డిఎస్పి వెంకన్న బాబు.

గంజాయి తరలిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన.. టపాస్ మండల్ ని అదుపులో తీసుకొని విచారించగా కొత్తగూడెం ఇల్లందు మీదుగా సూర్యాపేట హైదరాబాద్ మధ్యలో మరో వ్యక్తికి ఈ గంజాయి చేరవేస్తున్నట్టు తెలిపారు అన్నారు అక్కడ ఆ వ్యక్తి స్థానికంగా విక్రయాలు సాగిస్తుంటాడని తమ విచారణలో తెలిసిందన్నారు. ఈ ప్రాంతంలో గంజాయి ఉత్పత్తి లేకపోయినా రవాణా జరుగుతుందని ఎవరైనా గంజాయి రవాణా గురించి సమాచారం తెలిసిన వినియోగిస్తున్న వారి ఆచూకీ తెలిసిన సమాచారం ఇవ్వాలని తెలిపారు. చాకచక్యంగా గంజాయి



రవాణా అడ్డుకున్న పోలీసులను అభినందిస్తున్నామని వారికి రివార్డులు అందజేస్తామని తెలిపారు. ఎవరైనా గంజాయి అలవాటు పడిన బాధితులు ఉంటే వారి సమాచారం ఇవ్వాలని వారిని సంరక్షణ ప్రాంతాలకు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఇచ్చిన వారి వివరాలు గొప్పంగా ఉంచుతామని వారికి పారితోషకం కూడా ఇస్తామని డి.ఎస్.పి తెలిపారు

# కళాశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలి

### వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలి

### భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట

భద్రాచలం ఆగస్టు 19 (అన్వేష్ నేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలంలోని అధ్యాపకులు సమయపాలన పాటించి స్థానికంగా ఉండి విద్యార్థినిలకు చక్కటి విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట సంబంధిత ప్రిన్సిపాల్ కు సూచించారు.

బుధవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కళాశాల తరగతి గదులు, డార్మెటరీ రూమ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలు టాయిలెట్ రూమ్స్, వంటశాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కాసేపు లెక్చరర్ పాత్ర పోషించి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను విద్యార్థినిలచేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చి చదువుకుంటున్నందున విద్యార్థినిలు చదువు పైనే దృష్టి సారించాలని, సెల్ ఫోన్లలో చాటింగ్ చేయడం మెసేజ్లు పంపడం వంటి అలవాట్లు చేసుకోవద్దని, మీ తల్లిదండ్రులు మీ మీద నమ్మకముతో హాస్టల్లో చేర్పించి బాగా చదివి ప్రయోజకులు అవుతారని అనుకుంటూ ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి అత్యుత్తమ మార్కులతో పాసై మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఆడపిల్లల కళాశాల ఉన్నందున బయట వారు ఎవరు లోపలికి రాకుండా వాచ్మెన్ 24 గంటలు కాపలా ఉండేలా సంబంధిత వార్డెన్ ప్రిన్సిపాల్ చూసుకోవాలని, విద్యార్థినిలు ఎవరు కళాశాల విడిచిపెట్టి బయటకు వెళ్లకూడదని తీరిక దొరికినప్పుడల్లా చదువుపైనే దృష్టి పెట్టాలని అన్నారు. కళాశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా పాటించాలని వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు తాజా కూరగాయలతోటే వంట చేసి వేడిగా ఉన్నప్పుడే సమయానుకూలంగా విద్యార్థినిలకు ఆహారం వడ్డించాలని అన్నారు. పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం పిచ్చి మొక్కలు సైడ్ కాలువలలో పూడికలు తీయించి వర్షపు నీరు బయటకు వెళ్ళిపోయేలా చూడాలని నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి విద్యార్థినిలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఏఎన్ఎం 24 గంటలు పిల్లలకు అందుబాటులో ఉండాలని అన్నారు వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని విద్యార్థినీలు ఎవరు రాత్రిపూట బయటికి రాకూడదని అన్నారు.

కళాశాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రిన్సిపాల్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో కళాశాల ప్రాంగణంలో ఉన్న బోరును మరమ్మతు చేసి మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ మరియు అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు రైల్వే లైన్ సౌకర్యం కల్పించాలి

**సూర్యాపేటలో ర్యాలీ నిర్వహించిన రైల్వే సాధన సమితి**

**ఐఎంఎ, జ్యూవెలరీ అసోసియేషన్, స్వర్ణకార సంఘం**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :19 ( అన్వేషనేత్రం):**

జాతీయ రహదారి 65 గుండా యథావిధిగా మొదటి అలైన్ మెంట్ ప్రకారం సూర్యాపేటకు రైల్వే లైన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పట్టణంలో రైల్వే సాధన సమితికి మద్దతుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జ్యువెలరీ అసోసియేషన్, పట్టణ స్వర్ణకార సంఘం జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు విగ్రహం నుంచి బుధవారం కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి పలువురు మాట్లాడారు. వందే భారతి హై స్పీడ్ రైలు సౌకర్యం కల్పించాలని ట్రైన్ అలైన్మెంట్ రద్దును వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలు, అనేక పార్టీల సహకారంతో పెద్ద ఎత్తున




ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మొదటి అలైన్మెంట్ ప్రకారం రైల్వే సౌకర్యం సూర్యాపేటకు కేటాయించకుండా తీరని అన్యాయం చేశారని ఆక్షేపించారు. రైల్వే సౌకర్యం తో సూర్యాపేట పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతున్న చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో కన్వీనర్లు రాచూరి ప్రతాప్, డాక్టర్.రమేష్ చంద్ర, ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు సల్వాది రమేష్ కుమార్ కార్య దర్శి ఆనంద రావు ,కోశాధికారి ఉపేందర్ సింగ్ ఐఎం ఎ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ఆనంద్, జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి విజయ్ కార్య దర్శి సింహాద్రి




కోశాధికారి బూర్లె మధుసూదన్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు తొగిటి మురళి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, ర్యాలీ లో పాల్గొన్నారు.

# బెంగళూరు ఎస్ఎల్‌వీ అయ్యంగార్ బేకరీ గ్రాండ్ ఓపెనింగ్

నల్గొండ, ఆగస్టు 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):నల్గొండ పట్టణంలోని సావర్కార్‌నగర్ సెంటర్‌లో బెంగళూరు ఎస్ఎల్‌వీ అయ్యంగార్ బేకరీ అండ్ స్వీట్స్ బుధవారం ప్రారంభమైంది. బేకరీ యజమాని ఆకాశ్ గౌడ, మేనేజర్ అభి గౌడ ఆధ్వర్యంలో గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ సంప్రదాయ పద్ధతిలో వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, తాజా, రుచికరమైన బేకరీ ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా వివిధ రకాల కేకులను ప్రత్యేక ధరలకు అందిస్తున్నట్లు చెప్పారు. అర కిలో కూల్ కేక్ రూ.199, కిలో కూల్ కేక్ రూ.349, అర కిలో నార్మల్ కేక్ రూ.149, కిలో నార్మల్ కేక్ రూ.249, అర కిలో క్రీమ్‌లెస్ కూల్ కేక్ రూ.149, కిలో క్రీమ్‌లెస్ కూల్ కేక్ రూ.249కు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బేకరీలో పఫ్స్, ప్యాటీస్, కేక్స్, కప్‌కేక్స్‌తో పాటు వివిధ రకాల బేకరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. సావర్కార్‌నగర్ సెంటర్‌లోని బేకరీని సందర్శించి తమ ఉత్పత్తులను ఆస్వాదించాలని వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆర్థిక్, ఆకాష్, అభిషేక్. బంధువులు,స్నేహితులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







ఈరోజు గౌరవ దేవాదాయ ధర్మాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారి పుట్టినరోజు సందర్భంగా కొత్తవాడ కొండా లక్ష్మణ్ బాబూజీ జంక్షన్ వద్ద ఉదయం 10 గంటలకు లి23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారాయణ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క దేవాలయాన్ని పునరుద్ధించే కార్యక్రమాన్ని తమ భుజస్కందాలపై వేసుకొని ముందుకు సాగుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కొండా సురేఖ గారికి కార్యకర్తల తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. వారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు... ఇట్టి కార్యక్రమంలో భాషకర్ల హరికృష్ణ పటేల్. రేహన. నాగవెళ్ళి రాజు. రాళ్ల బండి ఉమా. బూర శారద. కందకట్ల సరళ. చింతకాయల రమ. జయశ్రీ. రాళ్ల బండి సుభద్ర. కాముని సుభద్ర.ఆడెపు శ్రీలత. బాసబత్తిని అశ్విని. గణపతి. రజాక్.రాములు. కుడికాల రమేష్. కాసోజు సురేందర్. రాపెల్లి మొగిలి.ఎండి రఫీక్.మల్లేశం.కన్నన్ వెంకటేశ్వర్లు చింతకాయల వినయ్. రాళ్ల బండి నవీన్. మరియు తదితరులు ప్రజలు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి భరోసాగా ఉంటాం



నార్కెట్ పల్లి ఆగస్టు 19 అన్వేషనేత్రం :

నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన కొత్తూరి నర్సమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా, నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యులు నడింపల్లి నరేష్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయజేశారు. అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడారు. బాధిత కుటుంబానికి భరోసాగా ఉంటామన్నారు. ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మెతరి లింగాల వేణుగోపాల్, భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లింగాల ముత్తయ్య, 6వ వార్డు సభ్యులు బకరం జనార్దన్, టీడీపీ సీనియర్ నాయకులు లింగాల యాదయ్య, యూత్ నాయకులు వెంకటేష్ , దేవేందర్, వెంకట్ ,రాకేష్, నవీన్, చింటూ , యాదయ్య, చందు, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ద్వితీయ వార్షికోత్సవం

నేరేడుచర్ల, ఆగష్టు 19 అన్వేషనేత్రం

నేరేడుచర్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ది.19. 8. 2026 నాడు ఘనంగా అయ్యప్ప స్వామి ద్వితీయ వార్షికోత్సవ నిర్వహించారు అయ్యప్ప స్వామి వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ హోమం అభిషేకాలు ప్రత్యేక పూజలు అయ్యప్ప స్వామి గుడి కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతుల వారి కుమారుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో , మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, విజయ దుర్గా దేవి ఆలయ కమిటీ చైర్మన్ కోనతం ఆదిరెడ్డి, శ్రీ వాణి స్కూల్ డైరెక్టర్ ఎంబీఏ సీతారాం రెడ్డి,



మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ లక్ష్మి శ్రీనివాస్, కొనతం చిన్న సీతారాం రెడ్డి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి చిన్న పల్లి శ్రీనివాస్, ఐల శ్రీనివాస్, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి,పంగ శ్రీనివాస్, పోనుగోటి జంగయ్య పూర్ణచంద్రారెడ్డి ,లక్ష్మారెడ్డి, మచ్చ శ్రీను, ఆకారపు వెంకటేశ్వర్లు, దుర్గారావు, కిషోర్ ,సురేష్, శంకరాచారి, కోనతం శివశరణ్ రెడ్డి, మల్లారెడ్డి ,రామిరెడ్డి, సాయిరాజ్, సుక్కి నితిన్ రెడ్డి, గిరి,పోనుగోటి శ్రీనివాస్ రావు, యశ్వంత్, రామ నర్సమ్మ, విజయమ్మ, సీతమ్మ, నాగేష్, దుర్గాప్రసాద్, శేఖర్, సరిత, స్వాతి, రాంబాబు, రామకృష్ణ, జొన్నలగడ్డ సైదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.



# అరణ్య కేఫ్ ప్రారంభం.. నాణ్యమైన ఆహారమే లక్ష్యం

నల్లగొండ, ఆగష్టు 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

పట్టణంలోని డి.వి.కె. రోడ్డులో టీవీఎస్ ప్రదర్శనశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అరణ్య కేఫ్ బుధవారం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ మొహమ్మద్ అశ్రఫ్ అలీ ముఖ్య అతిథిగా హాజరై కేఫ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. నల్లగొండ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో అరణ్య కేఫ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుత జీవనశైలికి అనుగుణంగా టీ, కాఫీతో పాటు టిఫిన్స్, అల్పాహారం, భోజనం, వివిధ రకాల చిరుతిళ్లను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ కేఫ్ మంచి పేరు సంపాదించుకోవాలని



ఆకాంక్షించారు. కేఫ్ ప్రొపరైటర్ సింగం కార్తీక్ మాట్లాడుతూ.. "నల్లగొండ ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం. రుచి, నాణ్యత, పరిశుభ్రతకు సమాన ప్రాధాన్యం ఇస్తాం. టీ, కాఫీ నుంచి టిఫిన్స్, భోజనం, చిరుతిళ్ల వరకు వినియోగదారులకు అందుబాటు ధరల్లో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ప్రజల ఆదరణతో అరణ్య కేఫ్‌ను మరింత అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు. అనంతరం 25వ డివిజన్ కార్పొరేటర్ వంగూరి నవ్యశ్రీ రాఖీ, 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు యాదవ్ తదితరులు కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అరణ్య కేఫ్ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ సింగం రామలింగయ్య, ప్రొపరైటర్ సింగం కార్తీక్, బొల్లం సురేష్, బత్తుల నేతాజీ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఏర్పుల వెంకన్నతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# బాబు' అనే ఒక్క మాటతో వీడిన హత్య మిస్టరీ.. ప్రిన్సిపల్‌ను చంపింది పదో తరగతి విద్యార్థులే

**దోపిడీ కోసమే దారుణ హత్య.. సామాజిక మాధ్యమాల్లో నేర పద్ధతులపై అన్వేషణ**

**రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి స్వాధీనం**

**ఇద్దరు పదో తరగతి విద్యార్థులను అదుపులోకి తీసుకున్న నల్లగొండ పోలీసులు**

నల్లగొండ /కొండమల్లేపల్లి, ఆగష్టు 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ): జిల్లాలో సంచలనం సృష్టించిన నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసును నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. దోపిడీ కోసమే పక్కా ప్రణాళికతో ఆమెను హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ఘటనకు సంబంధించి అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1.54 లక్షల నగదు, మృతురాలి ఐఫోన్, హత్యకు వినియోగించిన కత్తి, చేతి తొడుగులు, ముసుగులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో రూపారెడ్డి చివరిసారిగా పలికిన 'బాబు' అనే ఒక్క మాట కీలకంగా మారింది.

ఆరు రోజులు సెలవులతో ఆలస్యం: ఈ నెల 11న కొండమల్లేపల్లి పరిధిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకు గురయ్యారు. కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు ఫోరెన్సిక్ ఆధారాలు, వేలిముద్రలు, శునక దళం, నిఘా కెమెరాల దృశ్యాలు, సాంకేతిక ఆధారాలను సేకరించారు. హత్య జరిగిన ప్రదేశానికి చుట్టుపక్కల సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో 70కిపైగా నిఘా కెమెరాల దృశ్యాలను రాత్రింబవళ్లు పరిశీలించారు. సాంకేతిక విశ్లేషణతో పాటు సమాచారం సేకరించి 80 మందికిపైగా అనుమానితులను విచారించారు. ఐదు ప్రత్యేక బృందాల్లో సుమారు 40 మంది అధికారులు, సిబ్బంది దర్యాప్తులో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ హత్యకు సంతాపంగా పాఠశాలకు వరుసగా ఆరు రోజులు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులను విచారించడంలో కొంత జాప్యం జరిగింది. పాఠశాల తిరిగి ప్రారంభమైన తర్వాత ఒక్కొక్కరినీ పోలీసులు ప్రశ్నించడం మొదలుపెట్టారు.

'బాబు'తో విద్యార్థులపై దృష్టి: హత్యకు ముందు రూపారెడ్డి తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ సమయంలో ఆమె చివరిసారిగా 'బాబు' అని పలికినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో 'బాబు' అంటూ ఆమె ఎవరిని ఉద్దేశించి మాట్లాడారన్న అంశంపై పోలీసులు దృష్టి సారించారు. రూపారెడ్డి పాఠశాలలో విద్యార్థులను సాధారణంగా 'బాబు' అని పిలుస్తారని తెలుసుకున్న పోలీసులు దర్యాప్తును విద్యార్థుల వైపు మళ్లించారు. రెండు రోజులుగా పాఠశాలకు హాజరు కాని కొందరు విద్యార్థులపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇటీవల విలాసాలకు అలవాటు పడిన ఐదుగురు విద్యార్థుల కదలికలను పరిశీలించారు. ఘటనా స్థలానికి సమీపంలోని నిఘా కెమెరాల దృశ్యాలను అనుమానితుల కదలికలతో సరిపోల్చగా ఇద్దరిపై అనుమానం బలపడింది.

లోదుస్తుల్లో నగదు దాచుకుని: పోలీసులు బుధవారం ఉదయం 11.30 గంటల సమయంలో పెండ్లిపాకల 'ఎక్స్' రోడ్డు నుంచి మల్లేపల్లి వైపు వస్తున్న ఇద్దరు విద్యార్థులను దొనియాల 'ఎక్స్' రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారు లోదుస్తుల్లో నగదు దాచుకున్నట్లు గుర్తించారు. వారి వద్ద మొత్తం రూ.1.54 లక్షలు లభించాయి. అందులో రూ.500 నోట్లపై రక్తపు మరకలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నగదు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించగా రూపారెడ్డిని హత్య చేసి













ఇంట్లోని నగదును అపహరించినట్లు వారు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

మందలింపుతో కక్ష.. డబ్బు కోసం హత్య: ఇద్దరు బాలురు నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతూ హాస్టల్‌లో ఒకే గదిలో ఉంటున్నారు. జల్సాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడిన వారు తల్లిదండ్రులకు తెలియకుండా సెల్‌ఫోన్లు వినియోగిస్తూ సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్‌లో సులభంగా డబ్బు సంపాదించే మార్గాల కోసం వెతికేవారని పోలీసులు తెలిపారు. గత నెలలో హాస్టల్‌లో డబ్బుతో పట్టుబడిన వీరిని రూపారెడ్డి తల్లిదండ్రుల సమక్షంలో మందలించారు. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రిన్సిపల్ వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉంటుందని భావించిన బాలురు.. సామాజిక మాధ్యమాల్లో ఆధారాలు దొరక్కుండా హత్య ఎలా చేయాలన్న అంశంపై అన్వేషించి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు.

వారం రోజులుగా రెక్కీ: హత్యకు వారం రోజుల ముందు నుంచే ఇద్దరూ రూపారెడ్డి కదలికలను గమనించినట్లు పోలీసులు వెల్లడించారు. పథకంలో భాగంగా ఘటన జరిగిన రోజు సాయంత్రం 4 గంటల సమయంలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన ఒక బాలుడు బ్యాగులో ఎరుపు రంగు ముసుగు చొక్కా, ప్యాంటు తీసుకుని వచ్చాడు. అనంతరం కొండమల్లేపల్లిలో ఇద్దరూ కలిసి కత్తి, చేతి తొడుగులు కొనుగోలు చేశారు. రూపారెడ్డి ఇంటి సమీపంలోని నీటి ట్యాంకు వద్దకు చేరుకుని ఒకరు బయట కాపలా ఉండగా, మరొకరు ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. వంటగది తలుపు తెరిచి ఉండటంతో దాని ద్వారా ఇంట్లోకి వెళ్లి రూపారెడ్డిపై కత్తితో దాడి చేసినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం పడకగదిలో ఉన్న సుమారు రూ.2.50 లక్షల నగదును తీసుకుని ఇంటి వెనుక గోడ దూకి నిర్మానుష్య ప్రాంతం నుంచి పరారయ్యారు. కత్తి, చేతి తొడుగులు, ముసుగు, సెల్‌ఫోన్‌ను చెట్ల పొదల్లో పడేశారు. కొంతదూరం వెళ్లిన తర్వాత దుస్తులు మార్చుకుని ఎరుపు రంగు ముసుగు చొక్కాను మురుగు కాలువలో పడేసినట్లు పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్నవి: రూ.1.54 లక్షల నగదు, మృతురాలి ఐఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి, చేతి తొడుగులు, ముసుగులు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు బృందానికి అభినందనలు: కేసును ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు, మల్లేపల్లి సీఐ ఎ. నవీన్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, మల్లేపల్లి ఎస్‌ఐ ఎ. రమేష్, చింతపల్లి ఎస్‌ఐ ఎం. రామ్మూర్తి, గుడిపల్లి ఎస్‌ఐ డి. నరసింహులు, గుర్రంపోడు ఎస్‌ఐ ఎన్. వెంకన్న, సీసీఎస్ ఎస్‌ఐ యు. సురేష్‌తో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు. కేసులో ప్రతి చిన్న ఆధారాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన ప్రత్యేక బృందాల కృషి అభినందనీయమని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నేరస్థులు ఎంత తెలివిగా వ్యవహరించినా శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో దర్యాప్తు చేస్తే నేరాలను ఛేదించవచ్చని పేర్కొన్నారు.

## ఒక్క క్లిక్‌తో సమాజాన్ని కదిలించే చిత్రం.. ఫొటోగ్రాఫర్లకు ఘన సత్కారం

నల్లగొండ/సికింద్రాబాద్, ఆగస్టు 19 (అన్వేషనేత్రం):

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ వార్తా పత్రికల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పాత్రికేయ ఫొటోగ్రాఫర్లను





స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఒక్క క్లిక్‌తో మనసును తాకడమే కాకుండా సమాజాన్ని, దేశాన్ని కదిలించే శక్తి ఫొటోకు ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాస్తవాలను కళ్లకు కట్టినట్లు చూపించడంలో పాత్రికేయ ఫొటోగ్రాఫర్ల పాత్ర కీలకమని తెలిపారు. వారి సేవలను గుర్తించి అభినందించడం తమ బాధ్యతగా భావించి ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీత, ది హన్స్ ఇండియా ఫొటోగ్రాఫర్ శ్రీనివాస్ శెట్టి, స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ. పావని తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బుల్లెట్ ట్రైన్ పై తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి

అఖిలపక్షాల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :19 ( అన్వేషనేత్రం ):

కేంద్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ ప్రకారం శంషాబాద్ నుండి వయా సూర్యాపేట అమరావతి చెన్నై వరకు వెళ్లే విధంగా ప్రతిపాదనను కొనసాగించాలని మున్సిపాలిటీ ప్రత్యేక తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత కు వినతి పత్రం అందజేశారు. రెండు అలైన్మెంట్లు సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ అలైన్మెంట్లో మార్పు చేయడానికి ఆ మార్పులో సూర్యాపేట కు తీవ్ర అన్యాయం జరుగుతుందని మొదటగా ప్రకటించిన ప్రకారం బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట విధిగా వెళ్లే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అఖిలపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నివేదిత మాట్లాడుతూ వర్తక వాణిజ్యపరంగా అభివృద్ధి చెందాలంటే సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లడమే సమంజసమని సభ్యుల అనుమతితో తీర్మానం చేసి వెళ్లే ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వారు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో అఖిలపక్షాల నాయకులు కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, కుంట్ల ధర్మార్జున్, మండాది డేవిడ్ కుమార్, జీడి బిక్షం,కర్నాటి కిషన్, కొత్తపల్లి శివకుమార్ రేణుక, పేర్ల నాగయ్య,బూర వెంకటేశ్వర్లు, వీరేంద్ర,నేరెళ్ల మధు, ఎర్ర అఖిల్,భయ్యా మల్లికార్జున్, సట్టు నాగయ్య,సాయి అజయ్, తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




# జెమిమా రోడ్రిగ్స్‌కు గాయం..

ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ టీమ్ స్టార్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ ఇంజ్యూరీ కారణంగా రాబోయే రెండు బిగ్ టోర్నమెంట్లకు దూరమైంది. ఇంగ్లాండ్ లో జరిగిన 'ద హండ్రెడ్' లీగ్ లో ఆడుతున్న సమయంలో హామ్‌స్ట్రింగ్ గాయం వల్ల ఆమె రాబోయే ఉమెన్స్ ఆసియా కప్ తో పాటు ఏషియన్ గేమ్స్ నుంచి కంప్లీట్ గా రూల్ అవుట్ అయింది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (సీఓఈ) మెడికల్ టీమ్ ఆమెను పరిశీలించి, గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో రెస్ట్ అవసరమని తెలిపినట్లు బిసిసిఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. "ఆగస్టు 3న ఇంగ్లాండ్ లో 'ద హండ్రెడ్' మ్యాచ్ ఆడుతుండగా జెమిమా కుడి తొడ కండరాల గాయానికి గురైంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో బిసిసిఐ మెడికల్ టీమ్ ఆమెకు క్లినికల్ టెస్టులు నిర్వహించింది. ఈ టెస్టుల్లో ఆమెకు హై-గ్రేడ్ టియర్ ఉన్నట్లు తేలింది" అని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. దాంతో యూఏఈ వేదికగా జరగబోయే ఆసియా కప్, జపాన్ లో జరగబోయే ఏషియన్ గేమ్స్ కు జెమిమా దూరమవ్వక తప్పలేదు. 25 ఏళ్ల జెమిమా స్థానంలో ప్రతీక రావల్ ను ఉమెన్స్ సెలెక్షన్ కమిటీ రీప్లేస్‌మెంట్ గా ఎంపిక చేసింది. ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 13 వరకు దుబాయ్ వేదికగా ఏసీసీ ఉమెన్స్ ఆసియా కప్ జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్ లోని ఐచి-నగోయా వేదికగా ఏషియన్ గేమ్స్ జరగనున్నాయి. కీలకమైన ఈ రెండు టోర్నీలకు ముందు స్టార్ బ్యాటర్ దూరం కావడం భారత జట్టుకు బిగ్ షాక్ అనే చెప్పాలి. జెమిమా రోడ్రిగ్స్ స్థానంలో ప్రతీక రావల్ ఎంట్రీతో బిసిసిఐ అప్‌డేటెడ్ స్క్వాడ్ ను రిలీజ్ చేసింది.

# సూర్యకుమార్ యాదవ్‌పై కన్నేసిన ఫ్రాంచైజీలు


టీమిండియా మాజీ టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆ జట్టును వీడనున్నాడనే వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. పేలవ ఫామ్‌తో టీమిండియా టీ20 కెప్టెన్సీతో పాటు జట్టులో చోటు కోల్పోయిన సూర్యను వదులుకునేందుకు ముంబై సిద్దమైందని వార్తలు వచ్చాయి. అతన్ని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసేందుకు ముంబై ప్రయత్నించినట్లు కూడా ప్రచారం జరిగింది. సూర్య నిష్క్రమణపై ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోయినప్పటికీ.. అతను జట్టును వీడటం ఖాయమనిపిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో సూర్యకుమార్ యాదవ్ పేలవ ప్రదర్శన ముంబై ఇండియన్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. 13 మ్యాచ్‌ల్లో సూర్య రెండు హాఫ్ సెంచరీలతో 270 పరుగులే చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేసిన సూర్య ఆ జోరును కొనసాగించలేకపోయాడు. అంతేకాకుండా గత ఏడాదిన్నరగా సూర్య.. అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా విఫలమయ్యాడు. పేలవ ప్రదర్శనతో చివరకు కెప్టెన్సీతో పాటు జట్టులో చోటు కూడా కోల్పోయాడు. ఈ క్రమంలోనే అతన్ని వదులుకునేందుకు ముంబై ఇండియన్స్ సిద్దమైందనే వాదన వినిపిస్తోంది. అయితే సూర్యను ముంబై వదిలేస్తే అతన్ని తీసుకునేందుకు మూడు ఫ్రాంచైజీలు రెడీగా ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్‌ను తీసుకునే ఫ్రాంచైజీల్లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ముందు వరుసలో ఉంది. ప్రస్తుతం సూర్య ఫామ్‌లో లేకపోయినా అతని అనుభవం, టీ20 ఫార్మాట్‌కు సరిగ్గా సరిపోయే బ్యాటింగ్ శైలి జట్టుకు ఉపయోగపడుతుందని కేకేఆర్ భావిస్తోంది. అంతేకాకుండా కేకేఆర్‌కు కెప్టెన్ అవసరం ఉంది. సూర్యను తీసుకుంటే కెప్టెన్సీతో పాటు మిడిలార్డర్ బ్యాటర్ లోటును తీర్చుకోవచ్చని భావిస్తోంది. అవసరమైతే సూర్య కోసం ముంబైతో కేకేఆర్ ట్రేడ్ డీల్స్ జరపనుంది. వేలంలోకి వచ్చినా కోట్ల రూపయాలను కుమ్మరించనుంది. సూర్యకుమార్ యాదవ్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ కూడా పోటీపడనుంది. అయితే అతని కోసం తమ స్టార్ ఆటగాళ్లను వదులుకునేందుకు లక్నో సిద్దంగా లేదు. ఈ క్రమంలోనే ముంబైతో ట్రేడ్ డీల్‌కు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఒకవేళ సూర్య వేలంలోకి వస్తే అతన్ని కొనుగోలు చేసే ప్రయత్నం చేయనుంది. ఎందుకంటే లక్నోకు కూడా కెప్టెన్సీతో పాటు ఓ ఇండియన్ మిడిలార్డర్ బ్యాటర్ అవసరం ఉంది. సూర్య కోసం రాజస్థాన్ రాయల్స్ కూడా పోటీ పడనుంది. అవసరమైతే ముంబై ఇండియన్స్‌తో ట్రేడ్ డీల్‌కు ప్రయత్నాలు కూడా చేయవచ్చు. సూర్య కోసం యశస్వి జైస్వాల్‌ను కూడా వదులుకునేందుకు రాజస్థాన్ రాయల్స్ సిద్దంగా ఉంది. టాప్ క్లాస్ ఇండియన్ మిడిలార్డర్ బ్యాటర్ అవసరం ఆ జట్టుకు ఉంది. అంతకంటే అనుభవం కలిగిన సారథి ఆ జట్టుకు కావాలి. సూర్య రాకతో ఈ రెండు సమస్యలను అధిగమించవచ్చని రాజస్థాన్ రాయల్స్ భావిస్తోంది.




# టోబీ అల్బర్ట్ సిక్సర్ల విధ్వంసం

ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లో హాంప్‌షైర్ బ్యాటర్ టోబీ అల్బర్ట్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. మైదానంలో నాన్‌స్టాప్‌గా విరుచుకుపడిన అతను వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాది క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. 21 పరుగుల వద్ద క్యాచ్ డ్రాప్ అయి లభించిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుని కేవలం 37 బంతుల్లోనే 86 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఆడి హాంప్‌షైర్ జట్టుకు భారీ స్కోరు అందించాడు. క్రికెట్ చరిత్రలో హర్షెల్ గిబ్స్ (2007 వన్డే వరల్డ్ కప్), యువరాజ్ సింగ్ (2007 టీ20 వరల్డ్ కప్) ఒకే ఓవర్లో 6 సిక్సర్లు కొట్టి రికార్డు సృష్టించారు. అయితే టోబీ అల్బర్ట్ రికార్డు కాస్త భిన్నమైనది. ఇతను ఒకే ఓవర్లో కాకుండా రెండు వేర్వేరు ఓవర్లలో కలిపి ఈ వరుస 6 సిక్సర్ల ఘనతను సాధించాడు. మొదట నాంటెస్ ఓస్టుయిజెన్ వేసిన ఓవర్ చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఓలీ కిర్ట్లీ వేసిన తదుపరి ఓవర్లోని చివరి 4 బంతులను వరుసగా సిక్సర్లుగా మలచి వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్ల మార్కును అందుకున్నాడు. టోబీ అల్బర్ట్ 21 పరుగుల వద్ద ఉన్నప్పుడు ససెక్స్ ఫీల్డర్లు అతనికి ఒక సులువైన క్యాచ్‌ను నేలపాలు చేసి లైఫ్ లైన్ ఇచ్చారు. అక్కడి నుంచి గేర్ మార్చిన టోబీ, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 37 బంతుల్లో 8 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 86 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. టోబీ అల్బర్ట్ కంటే ముందు హాంప్‌షైర్ ఓపెనర్లు అలీ ఓర్ (105), బెన్ మేస్ (109) కూడా అద్భుతమైన సెంచరీలతో రాణించారు. ఈ ముగ్గురు బ్యాటర్ల తుఫాను ఇన్నింగ్స్‌ల పుణ్యమా అని హాంప్‌షైర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 383 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 384 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ససెక్స్ జట్టు, హాంప్‌షైర్ బౌలర్ల ధాటికి తట్టుకోలేక 332 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో హాంప్‌షైర్ జట్టు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



# మళయాళంలోనూ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీ వసంత్

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి, సౌత్ ఇండియా మొత్తాన్ని తన నటనతో, క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటోంది రుక్మిణీ వసంత్. ఇప్పటికే కన్నడ, తమిళం, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు మలయాళ చిత్రసీమలోకి అడుగుపెడుతోంది. మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ సరసన కథానాయికగా రుక్మిణి ఎంపికైంది. 'జయ జయ జయ జయ హే' వంటి సెన్సేషనల్ హిట్‌ను అందించిన దర్శకుడు నషిద్ ఫామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఒక్క మలయాళం మాత్రమే కాదు ప్రస్తుతం సౌత్ లోని బడా ప్రాజెక్టులన్నీ రుక్మిణీ వసంత్ డైరీలోనే ఉన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' లో రుక్మిణి కీలక పాత్ర పోషిస్తోంది.

# విశ్రాంతిని ఎంజాయ్ చేస్తున్న రష్మిక

టాలీవుడ్ ప్రముఖ నటి రష్మికా మందన్నా ప్రస్తుతం గాయం కారణంగా సినిమాలకు దూరంగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ రెస్ట్ సమయంలో తన ఆలోచనల్లో వచ్చిన మార్పుల గురించి ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఎప్పుడూ తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో బిజీగా గడిపేవారికి, ఒక్కసారిగా పనులు ఆపేసి విశ్రాంతి తీసుకోవడం మొదట్లో చాలా భయంగా అనిపిస్తుందని రష్మిక తెలిపారు. అయితే, తప్పనిసరి పరిస్థితుల్లో అలా విశ్రాంతి తీసుకోవాల్సి వస్తే.. గతంలో అలా పిచ్చివాళ్లలా పనుల వెనకే పరిగెత్తిన దినాలు ఇప్పుడు తలచుకుంటే మరింత భయంగా అనిపిస్తాయని, బహుశా జీవితం అంటే ఇదేమో అని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి అలారాలు పెట్టుకోకుండా శరీరం కోరిన సమయానికి లేవడం, రోజుకు రెండు పూటల మితంగా భోజనం చేయడం, తన పెంపుడు కుక్క 'ఆరా'తో సమయం గడపడం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పుస్తకాలు చదవడం, పజిల్స్ చేయడం, ఇష్టమైన షోలు చూడటంతో పాటు పాత ఫోటోలు, వీడియోలను నెమరువేసుకుంటూ ప్రశాంతంగా గడుపుతున్నానని చెప్పారు. ఈ కష్టకాలంలో తాను త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ అభిమానులు, శ్రేయోభిలాషులు పంపిస్తున్న ప్రార్థనలకు, చూపుతున్న ప్రేమానురాగాలకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' చిత్ర షూటింగ్‌లో భాగంగా ఒక డ్యాన్స్ సీక్వెన్స్ చేస్తుండగా రష్మిక తుంటి భాగంలో గాయమైంది. వైద్యుల సూచన మేరకు ఆమె కొన్ని వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి రావడంతో ప్రస్తుతం పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434